ఎంబిబిఎస్ సాధించిన సౌమ్య

మట్టిలో మాణిక్యం

ఎంబిబిఎస్ సీటు సాధించిన కూలీ కుతురు

నీట్‌లో అత్యున్నత ర్యాంకు

మర్పల్లి అక్టోబరు 23 ప్రభాతవార్త : సంకల్పం, కృషి, పట్టుదల ఉంటే భిదరిక అడ్డు కాదని పేదరికంలో పుట్టిన సౌమ్య ఎంబిబిఎస్ సీటు సాధించి నిరూపించింది. మర్పల్లిలో నివాసముంటున్న అర్జున్, సక్కుబాయి దంపతుల కూతురు సౌమ్య అర్జున్ కూలిపని చేస్తు జీవనం గడుపుతున్నాడు. 6వతరగతి వరకు మర్పల్లి ప్రతిభ భారతి పాఠశాలలో చదివి వికారాబాద్ గురుకుల పాఠశాలో ఇంటర్‌వరకు చదువుకుంది. నీట్‌లో ర్యాంకు మిగతా 2లో

తరగతి గది నుంచే కమ్యూనికేషన్ స్కిల్స్

బిడియాన్ని, భయాన్ని వదిలేయండి - విద్యార్థులకు కలెక్టర్ మను చౌదరి హితవు

కీసర, అక్టోబరు23, ప్రభాతవార్త : విద్యార్థులు భయంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం మండలంలోని బోగారం గ్రామంలోని మహాత్మా జ్యోతి రావు పూలే తెలంగాణ బిసి రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నలుగురిలో మాట్లాడాలంటే మీ లోని భయాన్ని, బిడియాన్ని వదిలి మీ ఆలోచనలను బయటికి తేవాలంటే మీరు మీ తరగతి గది నుండే నేర్చుకోవాలని క్లాస్ అయిన తరువాత టీచర్ చేప్పిన సబ్జెక్టుపై క్లుప్తంగా ఉపన్యాసం ఇవ్వాలని తద్వారా మీలోని స్కిల్స్ మెరుగుపడడంతో పాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందని బోధించారు. పదవతరగతి విద్యార్థులు భయాన్ని విడిచి నలుగురిలో మాట్లాడటం నేర్చుకోవాలని మిగతా 4లో

కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు

బోరు రిపేర్‌కు డబ్బుల్లేవ్..

చేతులెత్తేసిన పంచాయతీ కార్యదర్శి

తాగునీటి కోసం హర్యానాయక్ తండా వాసులు అగచాట్లు

గిరిజన ఐక్యవేదిక నేత చొరవతో భిక్షాటన చేసి మరమ్మతులు చేయించుకున్న స్థానికులు



బోరు రిపేర్ కోసం భిక్షాటన చేస్తున్న గ్రామస్తులు

తలకొండపల్లి, అక్టోబరు 23, ప్రభాతవార్త : ప్రజలకు స్వచ్ఛ తాగు నీటి సరఫరా కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. వాటి ఫలాలు మారుమూల పల్లెలకు అందటం లేదు. కనీసం గొంతు తడుపుకోవటానికి గుక్కెడు నీళ్లు దొరకక జనం అల్లాడాల్సిన పరిస్థితి పలు చోట్ల దర్శనమిస్తోంది.

తలకొండపల్లి మండల పరిధిలోని హర్యానాయక్ తండా వాసులు రెండు నెలలుగా తాగు నీరు లేక అవస్థలు ఎదుర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో మూడు బోరు మోటర్లు ఉండగా.. అందులో ఒకటి కాలిపోయింది. రిపేరు చేయించమని పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. ఒకసారి కాదు.. రెండు సార్లు కాదు.. దాదాపు నెల రోజుల పాటు కార్యాయలం చుట్టూ తిరిగారు. పంచాయతీలో నిధులు లేవని..రిపేరు చేయించలేనని చేతులెత్తేశారు. ఈ విషయాన్ని గ్రామస్తులు గిరిజన ఐక్యవేదిక నాయకులు కె.కృష్ణ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన స్పందించి.. స్థానికులతో కలిసి బోరు మోటర్ రిపేరు కోసం బిక్షాటన చేశారు. గ్రామస్తుల నుంచి 1000 రూపాయాలు విరాళాలు వచ్చాయి. దీనికి తోడు మరో రూ.4వేలు తాను సొంతంగా భరించి రిపేరు చేయించారు. దీంతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమైంది. మంచినీటి సమస్య కొరతను పరిష్కరించిన కోర్ర కృష్ణ నాయక్, గ్రామస్తులు అభినందించారు. పంచాయతీ పరిధిలో లక్ష్మితండా, తూముల తండా.. హర్యానాయక్ తండాలు ఉన్నాయి. దాదాపు 1200 మంది జనాభా ఉంటారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా.. ఎంతమంది పాలకులు మారుతున్నా .. తమ తలరాతలు మారటం లేదని స్థానికులు వాపోతున్నారు.

తాండూరు,

కరణ్‌కోట్‌లో కీచక టీచర్

టెన్త్ విద్యార్థినితో అసభ్య ప్రవర్తన - దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత - నిందితునిపై పోక్సో కేసు

అక్టోబరు 23, ప్రభాతవార్త : విద్యాబుద్ధులు నేర్పించి విద్యా ర్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఓ ఉపాధ్యాయుడు ఉపా ధ్యాయ లోకానికే తలవంపులు తెచ్చాడు. గురువే దైవంగా భావించి చదువు కోవటానికి వెళ్లిన ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆ కీచక టీచర్‌కు దేహశుద్ధి చేసి తగిన బుద్ధి చెప్పారు. పోలీసులకూ అప్పగించటంతో నిందితునిపై ఫోక్సో కేసు నమోదైంది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం నప్రకారం..

మండలంలోని కరణ్‌కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్న రాఘవేందర్ గత కొన్ని నెలలుగా అదే పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినిపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ఇటీవల పాఠశాలలో బతుకమ్మ సంబరాల ఏర్పాట్లలో నిమగ్నమైన పలువురు విద్యార్థినులతో కూడా తన నీచ ప్రవృత్తిని ప్రదర్శించాడు. ఓ బాలిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు ఫిర్యాదు చేయడంతో ఆమె రాఘవేందర్‌ను మందలించారు. అయినా తన పద్ధతి మార్చుకోకుండా బుధవారం మరోసారి విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. బాధిత విద్యార్థిని జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపింది. గురువారం బాలిక తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని రాఘవేందర్‌ను నిలదీశారు. బాధ్యతను మరిచి నికృష్ట చేష్టలకు పాల్పడిన ందుకు దేహశుద్ధి చేశారు. అనంతరం ఆ ఉపాధ్యాయుడిని కరన్‌కోట్ పోలీసులకు అప్పగించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రాఘవేందర్‌రెడ్డిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ నగేష్, ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా.. ఆ కీచక ఉపాధ్యాయునికి కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతలు వత్తాసు పలికేందకు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

దున్నపోతుతో ర్యాలీ నిర్వహిస్తున్న బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

దున్నపోతులతో సదర్ ఉత్సవం

బిసి రిజర్వేషన్ల కోసం వినూత్న నిరసన

జనాభా ప్రాతిపదికన సీట్లు కావాలి

సాధన సమితి నాయకుల డిమాండ్

షాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త : తాము ఎంత మంది ఉన్నామో అన్ని జనాభా ప్రాతిపదికన సీట్లు కావాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు షాబాద్‌లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారంతో 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు బిసి రిజర్వేషన్ సాధన సమితికి సంఘీభావం తెలుపుతూ దున్నపోతులతో సదర్ ఉత్సవాలను షాబాద్‌లో నిర్వహించారు. గ్రామంలో వీధుల గుండా దున్నపోతును ఊరేగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలు రాజకీయంగా ఎదగాలంటే వారికి జనాభా ప్రాతిపదికన చట్ట మిగతా 2లో

హక్కుల సాధనకు ఏకం కావాలి

బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ 2

చిక్కడు .. దొరకడు..!

పోలీసులకు సవాల్‌గా మారిన టక్కరి దొంగ

పలుచోట్ల ట్రాక్టర్ బ్యాటరీలు చోరీ

నందిగామ, అక్టోబరు 23 ప్రభాతవార్త : ఆ దొంగ రూటే సపరేటు.. ఇంటి ముందు నిలిపి ఉన్న ట్రాక్టర్లు టార్గెట్ గా పెట్టుకొని పగలంతా రెక్కీ నిర్వహించి రాత్రిలో కాజేయడం అలవాటుగా మార్చుకున్నారూ. నందిగామ మండలం సిడి తండాలో ఈనెల 13వ తేదీ రాత్రి పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిలిపి ఉంచిన ట్రాక్టర్ నుండి బ్యాటరీ దొంగిలించిన సంఘటన మరువకముందే బుధవారం రాత్రి నందిగామ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిలిపించిన ట్రాక్టర్ నుండి బ్యాటరీలు కాజేశారు. అంతేకాకుండా అంతిరెడ్డి గూడ గ్రామానికి చెందిన మేక్కొండ రామస్వామి గౌడ్ కు చెందిన ట్రాక్టర్ నిలిపించిన డాక్టర్ నుండి బ్యాటరీ కాజేశారు. వరుస దొంగతనాలతో నందిగామ మండల ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అంతు చిక్కని ఈ టక్కరి దొంగ వ్యవహారంపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి పట్టుకోవాలని ప్రత్యేకాధికారులు, ప్రజలు, రైతులు కోరుతున్నారు.

(ప్రభాతవార్త – మేడ్చల్ జిల్లా ప్రతినిధి)

సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంలో కమలం పార్టీ వెనుకంజలో ఉందా? అధికార కాంగ్రెస్‌ను ఢీ కొట్టేందుకు క్యాడర్‌లో సమరోత్సాహం సన్నగిల్తుతోందా? అధిష్టానం రాష్ట్ర నాయకత్వానికే పరిమితమైందా? ఈ ప్రశ్నలకు మేడ్చల్ జిల్లాలోని బిజెపి క్యాడర్ అవుననే సమాధానమిస్తోంది.

మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యవర్గం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు పార్టీ క్యాడర్ అంతా తీవ్ర నిరుత్సాహంలో, అసంతృప్తిలో ఉంటు న్నారు. జిల్లా రూరల్ బిజెపి కమిటీ అధ్యక్షులు తప్ప జిల్లా కార్యవర్గం అంటూ లేకపోవటంతో జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశాలు, పార్టీ సర్వసభ్య, పధాధికారుల సమావేశాలు నిర్వహించని పరిస్థితి ఏర్పడింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా డివిజన్స్, మున్సిపాల్టీల, మండలాల పార్టీ అధ్యక్షుల నియామకం పూర్తి జరగటం వాటికి కార్యవర్గంలు కూడ ఏర్పాటు చేసుకున్నప్పటికీ జిల్లా బిజెపి కార్యవర్గం నియామకం అంటూ జరగకపోవటంతో పార్టీ సీనియర్ నాయకులు జిల్లా పదవులు ఆశిస్తున్న వారు ఎదురుచూపుల్లో పడ్డారు. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉన్నప్పటికీ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా రూరల్ కమిటీ, జిల్లా అర్బన్ కమిటీలు రెండు ఉన్నాయి. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా రూరల్ కమిటీ అధ్యక్షులుగా బుద్ధి శ్రీనివాస్ గత ఆరు నెలల క్రితం నియమితులైన సంగతి తెలిసిందే. కేంద్రమంత్రి, గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిన జి.కిషన్‌రెడ్డి హాయంలో జిల్లా బిజెపి అధ్యక్షుల నియామకం జరిగింది. ఆ తరువాత కొన్నాళ్ల తరువాత తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులుగా రాంచందర్‌రావు నియామకం కావటం జరిగింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మారినా జిల్లా బిజెపి కమిటీ కార్యవర్గం ఏర్పాటులో ఇప్పటికీ జాప్యం కొనసాగుతూనే ఉంది. దీంతో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు పార్టీ పదవులు అంటూ లేకపోవటంతో పార్టీలో నామమాత్రంగా కొనసాగుతూ ఉన్నారు. ఇక మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్ బిజెపి కమిటీకి ఇన్‌చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి కొనసాగుతున్నారు. ఇటు మేడ్చల్ జిల్లా రూరల్ కమిటీకి కార్యవర్గంను ఇంత వరకు ఏర్పాటు చేయలేదు. అదే విధంగా జిల్లా అర్బన్ కమిటీకి రెగ్యులర్ అధ్యక్షులు లేక ఇన్‌చార్జి అధ్యక్షులుగా మాత్రమే ఉండటంతో జిల్లా అర్బన్ కార్యవర్గం అంటూ లేకుండా పోయింది. బిజెపిని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయటానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు బిజెపి అధ్యక్షులను నియమించిన సంగతి తెలిసిందే.

అయితే గత 6నెలల కిందట మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి కమిటీ అధ్యక్షునిగా బుద్ధి శ్రీనివాస్‌ను నియమించినప్పటికీ జిల్లా పార్టీ కార్యవర్గం ఏర్పాటు అంటూ లేకపోవటం, నియామకంలోనూ ఏర్పాటులోనూ తీవ్ర జాప్యం జరుగుతుండటంతో పార్టీ సీనియర్ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి వెంటాడుతుందని చెప్పవచ్చు. దీంతో బిజెపి సీనియర్ (క్యాడర్) శ్రేణులు అంతా నిరుత్సాహం, అసంతృప్తిలో ఉంటూ ఉన్నారు. మున్సిపాల్టీల్లో, మండలాల్లో కమిటీ అధ్యక్ష పదవి దక్కని వారు మిగతా 2లో

మేడ్చల్ జిల్లాలో బిజెపికి నాయకత్వ కొరత

పార్టీకి రూరల్ కమిటీ కార్యవర్గం ఏర్పాటులో జాప్యం

కుమిలిపోతున్న కమల దళం

సంస్థాగతంగా పార్టీ బలహీనపడుతోందని ఆవేదన

ఎన్నికలు ఎదుర్కొనేదెలా అంటున్న సీనియర్లు

ఆఖరు రోజు 9

జిల్లాలో మద్యం షాపుల కోసం మొత్తం 1759 టెండర్లు

రెండేళ్లతో పోల్చుకుంటే 878 తక్కువ

మామూళ్లకు భయపడి వెనకంజ !

(ప్రభాతవార్త-వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

మద్యం దందా పట్ల వ్యాపారులు నిరాసక్తత ప్రదర్శిస్తున్నారు. టెండర్ల దాఖలు మరో ఐదు రోజుల గడువు పెంచినా అదనంగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య మరీ తక్కువగా ఉండటం విశేషం. చివరి రోజైన గురువారం కేవలం 9 టెండర్లే దాఖలైనాయి. జిల్లాలో వున్న 59 మద్యం దుకాణాలకు చివరి రోజు వరకు 1759 టెండర్లు వేశారు. రెండేళ్ల క్రితం 2637 టెండర్లు వచ్చాయి. వాటితో పోల్చుకుంటే 878 దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. టెండర్ల ద్వారా జిల్లా నుంచి రూ.52.77 కోట్ల ఆదాయం సమకూరింది. గతంలో ధరావతు రూ.2 లక్షలు ఉండగా ప్రస్తుతం 3 లక్షల రూపాయలకు పెంచారు. అయితే ఈసారి తక్కువ టెండర్లు వచ్చినా వాటి ద్వారా వచ్చిన ఆదాయం మాత్రం అదనంగా 3 లక్షలు సమకూరాయి. అప్పట్లో వచ్చిన 2,637 టెండర్ల ధరావతు రూ.2 లక్షలు నిర్ణయించారు. ప్రభుత్వానికి వాటి ద్వారా రూ.52.74 కోట్లు రాబడి వచ్చింది. ఈసారి రూ.3 లక్షలకు పెంచడం వల్ల టెండర్లు తక్కువగా వచ్చినా అప్పటి ఆదాయం కంటే అదనంగా రూ.3 లక్షలు వచ్చాయి. ఇలా ఉండగా ఈనెల 18 వరకే గడువు ఆఖరు తేదీగా నిర్ణయించారు. కానీ దీపావళి కారణంగా గురువారం వరకు పొడగించారు. దీనిపై కొంతమంది కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. 18 వరకు వచ్చిన టెండర్లనే పరిగణలోకి తీసుకోవాలని న్యాయస్థానంలో పిటీషన్ వేశారు. శుక్రవారం కోర్టు నిర్ణయంపై ఎలా ఉంటుందో వేచి చూడాలని పలువురు మద్యం వ్యాపారులు అంటున్నారు.

ఈసారి టెండర్లు తక్కువగా రావడానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. ధరావతు రూ.3 లక్షలకు పెంచడం, కాలపరిమితిని రెండేళ్లకే పరిమితం చేయడం వల్ల వ్యాపారులు ఆసక్తి చూపించలేదు. వివిధ శాఖల అధికారులకు నెలసరి మామూళ్లను ఇవ్వడం భారంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోనే రెండేళ్లలో రూ.10 కోట్ల వరకు మామూళ్ల రూపంలో నష్టపోయామని పలువురు మద్యం వ్యాపారులు లెక్కలు వేసుకున్నారు. ప్రతి దుకాణానికి నెలకు రూ.75 వేల ముడుపులను అందజేసినట్లు ఆరోపణలు వచ్చాయి. మద్యం టెండర్లు వచ్చినప్పటి నుంచి ఒక్కో దుకాణదారుడు నెలకు ఎంత మొత్తం సమర్పించుకుంటారో డైరీల్లో రాసుకున్నారు. టెండర్ దక్కించుకున్న మొదటి సారి స్టాక్ కొనుగోలు చేసే డిపో మేనేజరుకు రూ.30 వేల మామూళ్లు, ప్రతినెలా రూ.1,500 వేల చొప్పున లంచం ఇవ్వాలని చెబుతున్నారు. ఓ అధికారికి రూ.లక్షన్నర గుడ్ విల్ డిమాండ్ చేయగా బేరసారాలాడి లక్ష నుంచి లక్షా 30వేల రూపాయలకు మిగతా 2లో

మొండికేస్తే మీకే నష్టం

భూసేకరణకు సమ్మతిస్తే ఎకరాకు రూ.20 లక్షలు పరిహారం

150 గజాల ఇంటి స్థలం-ఇంటికి ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగం

కాదని కోర్టు కెళితే..10 లక్షలే పరిహారం

పారిశ్రామిక వాడ రైతులకు అదనపు కలెక్టర్ స్వీట్ వార్నింగ్

దుద్యాల్, అక్టోబరు 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటిబండ తండా, పులిచర్లకుంట తండాలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక వాడకు భూములు ఇవ్వని రైతులకు అధికారులు చివరి అవకాశం ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో రెవె న్యూ అధికారులు ఏర్పాటు చేసిన గ్రామ సభకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లగచర్ల రెవె న్యూ గ్రామ పరిధిలో 57 మంది రైతులకు సంబందించిన 91 ఎకరాల భూమిని రైతులు పారిశ్రామిక వాడకు ఇవ్వకుండా తాత్సరం చేస్తున్నారని అన్నారు. 91 ఎకరాల భూమికి సంబంధించిన 57 మంది రైతుల ు అధికారులు పిలిచి మరో మారు మాట్లాడారు. 91 ఎకరాల భూమికి సంబంధించిన 57మంది రైతులు సమ్మతించి ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రభుత్వ ప్రకటించిన పరిహారం అందుతుందని తెలిపారు. లేదని మొండికేస్తే భూ సేకరణ చట్టం ప్రకారం జనరల్ అవార్డు ద్వారా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో కోర్టు ద్వారా భూ నష్ట పరిహారం చెల్లిస్తామని వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఎకరాకు రూ.20 లక్షలు, దాదాపుగా రూ. 18 లక్షల విలువ చేసే 150 గజాల డీటీసీపీ లే ఔట్ తో కూడిన ఇంటి స్థలం, ఒక ఇందిరమ్మ ఇల్లు, ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగం పొందుతారు. కాదని కోర్టు మిగతా 2లో

పేద రైతుల పొట్టకొట్టకండి మహాప్రభో

త్రిపులార్ నిర్మాణంతో బడుగుల జీవనోపాధికి గండం

అలైన్‌మెంట్ మార్చకపోతే ఆందోళన ఉధృతం

సిపిఎం నేతల ఆందోళన

కేశంపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని నిర్ధావెల్లి తొమ్మిది రేకుల గ్రామాల సమీపంలో రూపొందించిన త్రిబులార్ అలైన్మెంట్ మార్చాలని పలువురు సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. గురువారం కేశంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భూ నిర్వాసితులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందుకూరి జగన్, డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు భూ నిర్వాసతులకు మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో మొత్తం 26 గ్రామాల గుండా ఆరు మండలాల్లో త్రిబులార్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని రైతులు డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షలు చేస్తున్నారని అన్నారు. షాద్ నగర్ మిగతా 2లో

● జూబ్లీ సిత్రాలు

దోసె వేసి.. ఇస్త్రీ చేసి

జూబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంకర్ హంగామా

దోసె వేస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, అక్టోబరు 23, ప్రభాతవార్త : ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రచారాన్ని హీటెక్కిస్తున్నాయి. ఏసీ కార్లలో తిరుగుతూ.. ఏ నాడు కాలు కింద పెట్టని పలువురు నేతలు వీధి వీధి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కొందరైతే ఓటర్లను ఆకర్షించటానికి చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదు. షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ..తనదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కృష్ణానగర్ బి బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా గురువారం నియోజకవర్గంలో పర్యటించారు. ఓ టిఫిన్ సెంటర్ వద్ద స్వయంగా ఆగి ఎమ్మెల్యే శంకర్ వేడివేడిగా కారం దోశలు వేశారు. పూరీలు వేశారు. మరో చోట దస్తులను ఇస్త్రీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండాలన్నారు.

నూనెలోంచి పూరీలు దేవుతున్న దృశ్యం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కేశంపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దమ్మగళ్ల సాయిలు గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. బీఆర్ఎస్ యువ నాయకుడు కాణం ప్రేమ్ కుమార్ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయిలు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొండేటి లక్ష్మయ్య, దశరథ్, పెబ్బే రాజు, శ్రీశైలం, పెబ్బే యాదగిరి, మహేందర్, కొండేటి మాధవులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గోరక్షకులపై దాడి ఘటనలో నిందితులను శిక్షించాలి

షాద్‌నగర్, అక్టోబరు 23, ప్రభాతవార్త : హైదరాబాద్‌లో జరిగిన గోరక్ష కులపై దాడి సంఘటనపై నిరసన కార్య క్రమం నేపథ్యంలో, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్యను షాద్‌నగర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లా డుతూ ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి పౌరుడి హక్కన్నారు. అక్ర మ అరెస్టులు, ఒత్తిడులు ఉద్యమాలను ఆపలేవని పేర్కొన్నారు. గోరక్షణ, ధర్మ రక్షణ కోసం ప్రజలు ఏకమవుతున్నారని తెలిపారు. గోరక్షకులపైదాడి ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బిజెపి నేత బాబయ్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు

షాద్‌నగర్‌లో సదరం కార్యాలయం నేడు ప్రారంభం

షాద్‌నగర్, అక్టోబరు 23, ప్రభాతవార్త : దివ్యాంగులు ఎంతోకాలంగా అనేక అవస్థల పాలవుతూ సదరం క్యాంపు ల కోసం హైదరాబాద్ మణికొండ వెళుతూ కాలం వెళ్లదీసేవారు. అసలే వికలాంగులు ఆపై సర్టిఫికెట్ల కోసం అంత దూరం వెళ్లాలంటే తలకు మించిన భారంగా మారేది. కానీ ఇప్పుడు షాద్ నగర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వికలాంగులను దృష్టిలో పెట్టుకుని వారి చిరకాల కోరిక అయిన సదరం క్యాంప్ కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయాలని వేడుకోవడంతో స్పందించి ఎమ్మెల్యే శంకర్ ప్రభుత్వంతో మాట్లాడి ఇక్కడ సెంటర్ ను మంజూరు చేయడం జరిగింది. కోరుకున్న విధంగా శుక్రవారం సదరం క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ లాంఛనంగా క్యాంపు ప్రారంభించబోతున్నారు.

సొంతింటి కలకు మాజీ సర్పంచ్ చేయూత

రూ.30 వేలు ఆర్థిక సహాయం

షాద్‌నగర్, అక్టోబరు 23, ప్రభాతవార్త : ఫరూక్ నగర్ మండలం కంసానిపల్లి గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డే మంగమ్మ నర్సింలు దంపతులు నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణానికై కంసాన్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పద్మా నరేందర్ రెడ్డి రూ.30 వేలను ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ ప్రజలే నా దైవంగా భావించి.. గ్రామ ప్రజల కోసమే తన సేవాభావం స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్తున్నాని.. గ్రామ ప్రజలకు తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామంలో ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తానని మాజీ సర్పంచ్ పద్మా నరేందర్ రెడ్డి తెలియజేశారు.

నిరుపేద నర్సింలుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న నరేందర్ రెడ్డి

ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొడంగల్ రూరల్, అక్టోబరు 23 (ప్రభాతవార్త) : ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ వాట్సప్ వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకే ఫైల్స్, లింకులను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయొద్దు అన్నారు. సైబర్ నేరగాళ్లు ఆశ చూపి డబ్బులను కొట్టేస్తారన్నారు. ఓటీపీలు, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీ అప్‌డేట్ చేయమంటూ వచ్చే సందేశాలకు స్పందించవద్దు అన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆలయ కమిటి చైర్మెన్

సత్యసాయి సంస్థ సేవలు స్ఫూర్తిదాయకం

పెద్దేముల్, అక్టోబరు 23, ప్రభాతవార్త: వృద్ధులకు సత్యసాయి సేవా సంస్థ తమ వంతు సహాయం చేయడం అభినందనీయమని గోపాలక్రిష్ణ ఆలయ కమిటి చైర్మెన్ ముదిని రాములు అన్నారు. గురువారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో రంగాపూర్ శ్రీ సత్యసాయి సేవా కేంద్రం ట్రస్ట్ అధ్వర్యంలో వృద్ధులకు దప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మెన్ యం.రాములు, మాజీ సర్పంచ్ పి.ప్రకాశం మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం సత్యసాయి సేవ సంస్థ ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. నిరుపేదలకు తమవంతు సహాయం అందజేసి ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధులు సాయిరాం వెంకటరెడ్డి, నారాయణ, ప్రభాకర్, శివ, రఘునందన్, నాయకులు మైపూస్, తెరువటి నర్సిములు, ఎంగురు ఎల్లప్ప, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్, పీల్డ్ అసిసెంట్ చెక్క ఆనందం, అంగన్‌వాడి టీచర్లు లక్ష్మి, భారతి పాల్గొన్నారు.

తహశీల్దార్ చంద్రశేఖర్‌కు టిడిపి నేతల సన్మానం

ఘట్‌కేసర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌ను టిడిపి నాయకులు సన్మానించారు. తహశీల్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈసంద ర్భంగా వారు కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రధానకార్యదర్శి టి.మహేశ్‌బాబు, నాయకులు మడ్డి రాముగౌడ, బత్తుల మహేశ్‌గౌడ్, పూస నర్సింగ్‌రావులు పాల్గొన్నారు. అనంతరం ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్‌ను కలిసి మున్సిపాలిటీలో విలీన గ్రామాలలో అవసరమైన చోట్ల పారిశుద్యం మెరుగుపరచి, వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

తహశీల్దార్ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

నేడు ఇందిరమ్మ ఇండ్లకు ప్రారంభోత్సవం

ఘట్‌కేసర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్, లింగాపూర్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఘనాపూర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేముల రాజుగౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంలో భాగంగా లబ్దిదారులు రూ.5 లక్షలతో తమ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోగా అధికారులు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలో ఫైలట్ ప్రాజెక్టు కింద ఘణాపూర్‌ను ఎంపిక చేసిన అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తి చేయించారని తెలిపారు. మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు విచ్చేస్తున్నారని మున్సిపల్ పరిధిలోని మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు.

సకాలంలో రుణాలు చెల్లించిన వారికి

మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తాం

మహిళా సంఘాలతో ఏజీఎం బ్రహ్మ పిలుపు

తలకొండపల్లి, అక్టోబరు 23, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మహిళా సంఘ సభ్యులందరు బ్యాంకుల ద్వారా అందుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకుని తిరిగి సకాలంలో చెల్లించాలని యూనియన్ బ్యాంకు ఏజీఎం బ్రహ్మ తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో నిర్వహించిన మహిళా సంఘాల సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకాలతో పాటు మరిన్ని రుణాలు ఇచ్చేందుకు అవకాశముంటుందన్నారు. మండల ఏపీఎం రామస్వామి మాట్లాడుతూ రుణాలు సకాలంలో చెల్లిస్తే వడ్డీలేని రుణాలు సైతం మంజూరవుతాయన్నారు. చంద్రధన గ్రామంలో మొత్తం 51 మహిళా సంఘాలు ఉండగా.. వారందరికీ వెల్జాల్ గ్రామంలోని ఎస్బిఐలో లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం తలకొండపల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకుకు తమ ఖాతాలు మార్చాలని మహిళా సంఘ సభ్యులు కోరారని చెప్పారు. ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ అనుమతితో వారి ఖాతాలను యూనియన్ బ్యాంకు తలకొండపల్లికి మారుస్తున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా వచ్చిన యూనియన్ బ్యాంక్ ఏజీఎం బ్రహ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆనంద్, ఫీల్డ్ ఆఫీసర్, అజయ్, ఏపీఎం రామస్వామి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మల్లమ్మ, మాజీ సర్పంచ్ బక్కి కుమార్, సీసీలు రాములు, రామయ్య, దీప, శ్రీశైలం మహిళా సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ ఏజీఎం బ్రహ్మ

బస్ షెల్టర్ నిర్మాణానికి 196 గజాల స్థలం విరాళం

11 ఏళ్ల గ్రామ కంఠం వివాదానికి తెర

షాద్‌నగర్, అక్టోబరు 23, ప్రభాతవార్త : కంసాన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 11 ఏళ్లుగా కొనసాగుతున్న గ్రామ కంఠం భూమి వివాదానికి ఎట్టకేలకు తెర పడింది. ఆరు సంవత్సరాలపాటు కోర్టు విచారణలో ఉన్న ఈ వ్యవహారానికి ముగింపు పలికారు. దాదాపు 19 మందిపై కొనసాగుతున్న కేసులను ఉపసంహరించుకోవటం పట్ల స్థానికంగా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. మునావర్ తన 196 గజాల స్థలాన్ని గ్రామానికి విరాళంగా ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయడానికి ముందుకు వచ్చారు. ఆ స్థలంలో వారి తాత పేరు మీద బస్ షెల్టర్ నిర్మించడానికి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో కాకర్జాల యాదయ్య, కందియాదయ్య గౌడ్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, సయ్యద్ బాయ్, జగదీశ్వర్ చారి, వెంకటయ్య యాదవ్, గొడుగు నర్సింలు, లింగమయ్య గౌడ్, గొడుగు కుమార్, రామకృష్ణ రెడ్డి, రాఘవేందర్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, కాకర్జాల రమేష్, వడ్డె కృష్ణయ్య, నర్సింహులు గౌడ్, అంజడ్, గొడుగు రాజు, అయూబ్, గంజాయి యాదయ్య, చెన్నయ్య గౌడ్, కాకర్జాల కృష్ణయ్య, గూడెం నర్సింహులు, తోట్ల రమేష్, ఇప్పటూరి మల్లేష్, ఆవ శ్రీను, అల్లె లింగం, విష్ణువర్ధన్ గౌడ్, మిద్దె కృష్ణ, బైండ్ల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

అవినీతి రహిత సమాజం రావాలి

హెచ్ఏఎల్ విభాగాధిపతి ఉదయ్‌కుమార్

శామీర్‌పేట, అక్టోబరు 23, ప్రభాతవార్త : విద్యార్థులు నైతిక విలువలు, నిజాయితీతో, బాధ్యత గల పౌరులుగా రాణించాలని విజిలెన్స్ ప్రాముఖ్యతను గుర్తించాలని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) విభాగాధిపతి ఉదయ్‌కుమార్ రౌత్ అన్నారు. గురువారం శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన విజిలెన్స్‌పై వారోత్సవం సందర్భంగా విజిలెన్స్ మన అందరి బాధ్యతపై అవగాహన కల్పించారు. విజిలెన్స్-మనందరి బాధ్యత అనే అంశంపై ఎలోక్యూషన్ పోటీని విద్యార్థులకు నిర్వహించారు. దీనికి ఆయనతో పాటు సంబంధితులు సత్యనారాయణ గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థులకు విజిలెన్స్-మనందరి బాధ్యతపై ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇషత్ మాట్లాడుతూ విజిలెన్స్ అనేది కేవలం ప్రభుత్వ విధానమే కాకుండ, ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం అందరి సహకారంతోనే సాధ్యం అని అన్నారు. విద్యార్థులు విజిలెన్స్-మనందరి బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిర్వహించారు. ఎలోక్యూషన్ పోటీలో విజేతలకు సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్షత్‌తో పాటు వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, సాంస్కృతిక విభాగ సభ్యురాలు అమ్తుల్ పలువురు అధ్యాపకురాల్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజిలెన్స్ వారోత్సవంలో మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్ రౌత్

ఆడుతూ..పాడుతూ సమస్యలపై సమరం

శ్రమదాన స్ఫూర్తిని చాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పలు గ్రామాల్లో ఏడు రోజుల పాటు పలు సేవా కార్యక్రమాలు

శామీర్‌పేట, అక్టోబరు 23, ప్రభాతవార్త : విశ్వవిశ్వాని కళాశాల విద్యార్థులు (ఎన్ఎస్ఎస్) ఏడు రోజుల పాటు ప్రజలలో చైతన్యం నింపేలా తమ సేవా స్ఫూర్తిని చాటారు. తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఆడుతూ..పాడుతూ.. శ్రమదానంతో గ్రామ సమస్యలను ఎలా పరిష్కరించుకోవచ్చో చేసి చూపించారు. వివిధ రంగాల్లో తమ అనుభవాలను ప్రజలతో పంచుకున్నారు. తూంకుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిచ్చిమొక్కలను తొలగించారు. నీటి ట్యాంకులను శుభ్రం చేశారు. విద్యార్థులతో ఆటలు ఆడించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు వ్యాధుల పట్ల ముందస్తు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ గత వారం రోజులుగా నేషనల్ సర్వీస్ స్కీమ్ కింద విద్యార్థులు వలంటీర్లుగా మారి అంకితభావంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని అన్నారు. విశ్వవిశ్వాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో గురువారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి, మేనేజర్ శ్రవన్‌కుమార్, హెచ్ఓడి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆస్తి, ప్రోగ్రామ్ ఆఫీసర్ శివకుమార్, సపోర్టింగ్ కోఆర్డినేటర్లు శ్రీకాంత ్గౌడ్, జంగయ్య, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు (విద్యార్థులు)నిస్వార్థంగ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారిని ప్రిన్సిపల్ అభినందించారు. ఈ శిబిరంలో అభ్యాసంతో పాటు జట్టుకు కృషి చేసి సమాజసేవ అంశాలను హైలెట్ చేస్తూ విద్యార్థులు అనుభవాలను పంచుకున్నారు.

ఎన్ఎస్ఎస్ వారోత్సవాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆఖరి రోజు 9

(మొదటి పేజీ తరువాయి)

సెటిల్‌మెంట్ చేస్తారట. అదే అధికారికి ప్రతినెలా రూ.5 వేల మామూళ్లు ఇవ్వాలని అంటున్నారు. ఆ కిందిస్థాయి అధికారికి రూ.50 వేల గుడ్‌విల్, నెలనెలా 3 వేల రూపాయల లంచాలు, మరో అధికారికి రూ.80 వేల నుంచి లక్ష వరకు గుడ్‌విల్, ప్రతినెలా రూ.30 వేల లంచాలు ఇస్తున్నారని సమాచారం. వాటిని అందరూ పంచుకుంటారని తెలిసింది. తరచూ దాడులు నిర్వహించే రెండు విభాగాల అధికారులకు నెలకు రూ.9 వేల చొప్పున ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఇస్తున్నారని సమాచారం. మరో శాఖ అధికారులకూ ప్రతినెలా రూ.20 వేల వరకు ప్రతి వైన్స్ నుంచి లంచాలు ఇస్తున్నారని డైరీల్లో రాసుకున్నారు. ఒక్కో వైన్స్ ద్వారా రెండేళ్లలో రూ.17.76 లక్షల వరకు లంచాలు ఇచ్చుకున్నారు. మామూళ్లు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్న మద్యం వ్యాపారులు టెండర్లకు వెనకంజ వేశారని తెలిసింది. దీనిపై విచారణ జరుపకపోవడం విచారకరమని విమర్శలు వస్తున్నాయి. ఈసారి లంచాలు ఇవ్వలేని పరిస్థితిలో టెండర్లకు వెనకంజ వేశారు. అధికారులు వల్ల రాబడికి గండి పడింది.

దున్నపోతులతో సదర్ ఉత్సవం

(మొదటి పేజీ తరువాయి)

సభల్లో సీట్లు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్‌కు అన్ని పార్టీలు మద్దతు తెలిపాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ హక్కులు సాధన కోసం పార్టీలకతీతంగా బీసీ లదరూ ఏకతాటిపైకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడల రాజేందర్, తమ్మలి రవీందర్, రాపోలు నర్సింలు, ఒగ్గురాజు, రాము, దర్శన్, మహేష్ యాదవ్, వెంకటయ్య, మద్దూరు పాండు, కృష్ణ గౌడ్, దోండ్ర నరసింహులు, కృష్ణయ్య, కృష్ణా, వెంకట్ యాదవ్, సత్యం, మల్లేష్ రామకృష్ణ, బుగ్గ రాములు, రమేష్, తదితరులు, పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఏకం కావాలి

బిసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

షాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త : బీసీ, ఎస్సీ ఎస్టీ లు తమ హక్కుల సాధన కోసం పార్టీలకతీతంగా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో కుల సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, జేఏసీ కమిటీలను ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలంటే పార్టీలకతీతంగా అన్ని కులాల వారు ఏకం కావాలని అన్నారు. బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ శాతాన్ని తగ్గించేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కుట్రలు తిప్పి కొట్టేందుకు అన్ని కుల సంఘాలు ఉమ్మడిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కుల సంఘాల జేఏసీ మండల అధ్యక్షుడిగా మల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా మిద్దెల రామచంద్ర యాదవ్, గడిల విఠలయ్య, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల రామచందర్, కార్యదర్శిగా ఎండి ఇక్బాల్, మాడూరి రవీందర్ చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మలగళ్ల మల్లేష్, గౌతమ్, ప్రజా సంఘాల నాయకులు జగ్గంపేట, ఆంజనేయులు, బీసీ సేన షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి, నాయకులు అబ్బాస్, రమేష్, దామర్లపల్లి మల్లేష్, మాజీ ఎంపిటిసి మల్లేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, హనుమంతు, అంజి, శేఖర్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొండికేస్తే మీకే నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా జనరల్ ఆవార్డ్ పొందితే ఎకరాకు మార్కెట్ విలువ ప్రకారం మూడింతలు, ప్లస్ 13శాతం అదనం, ఆర్ అండ్ ఆర్ ప్రకారం సుమారు 10 లక్షల వరకు మాత్రమే పరిహారం అందుతుందని స్పష్టం చేశారు. రైతులు ఆలోచించుకొని సమ్మతి తెలిపితే ప్రభుత్వ పరిహారం పొందవచ్చాన్నారు. అందుకు గా ను భూములు ఇవ్వని 57 మంది రైతులు సమ్మతి తెలిపేందుకు మరో మారు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సమ్మతించే రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నేరుగా వచ్చి సంప్రదించాలని సూచించారు. గ్రామంలోని 10 సాధా బైనామా దరఖాస్తులు పరిశీలించి వాటిని పరిష్కరించేల చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కిషన్‌కు సూచించారు. సరైన విదానంలో ఇరువురి భూ సమస్య ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆర్డీవో కార్యాలయానికి పంపాలని సూచించారు. ఆర్డీవో కార్యాలయంలో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. గతంలో గ్రామంలో జరిగిన సంఘటన ను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముందస్తుగా ను భారీ పోలీస్ భద్రత ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పర్యవేక్షణలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, నలుగురు సిఐలు, 8మంది ఎస్సైలు, సుమారు 100 మంది పోలీస్ సిబ్బందితో భద్రత ం ఏర్పాటు చేశారు. లగచర్ల గ్రామానికి చుట్టు ఉన్న ప్రతి రోడ్డులో కొంత మందితో భద్రత ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో మహేశ్ కుమార్, ఉప తహసీల్దార్ శివ కుమార్, ఆర్ఐ నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మోహన్, జీపీవో శ్రీనివాస్, రెవె న్యూ సిబ్బంది పకిరప్ప తదితరులు పాల్గొన్నారు.

500 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ఘట్‌కేసర్, అక్టోబరు 23, ప్రభాతవార్త: రాజకీయ జీవితంలో ప్రజలకు సేవలు అందిస్తూ వారికి సంక్షేమానికి తోడ్పాటు నందించడంలో ఆనందం ఉంటుందని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో గురువారం వైఎస్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజ విచ్చేసి శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-వైఎస్ రెడ్డి ట్రస్ట్ వ్యవస్థాపకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో వైద్యులు దాదాపు 500 మందికి వైద్య పరీక్షలు చేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్, నేత్ర, దంత, సాధారణ పరీక్షలు చేసి అవసరమైన మందులు చేశారు. దాదాపు దశాబ్దకాలంగా వైఎస్ రెడ్డి ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల జీవితంలో భాగమవుతూ చిరునవ్వుతో చిరస్థాయిగా నిలవాలని అనేది తమ ట్రస్ట్ అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రోజురోజుకు క్యాన్సర్ భారినపడి చనిపోతున్న వారి సంఖ్య పెరిగిపోతుందని, క్యాన్సర్ నివారణపై ప్రజలు అవగాహన కల్గిఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ పృథ్వీ, మాజీ ఎంపిటిసి గట్టగళ్ల రవి, మాజీ వార్డుసభ్యులు బింగి యుగంధర్‌గౌడ్, నాయకులు బట్టె లక్ష్మణ్‌రావు, మురళీ, రాజేశ్, నాగరాజు, వైఎస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

ఒకే ఒక్కడు!

(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది జిల్లా బిజెపి కార్యవర్గంలో చోటు దక్కుతుందని భావించినప్పటికీ ఆ జిల్లా కార్యవర్గ నియామకం మరింత ఆలస్యం అవుతుండటంతో పార్టీ నాయకులు అసహనంలో, పార్టీలో పట్టిపట్టనట్లుగా కొనసాగుతూ వస్తున్నారు. మేడ్చల్ రూరల్ జిల్లా పరిధిలో మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి, కీసర, ఘట్‌కేసర్ మండలాలు, జవహర్‌నగర్, బోడుప్పల్, ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లు ఉండగ, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాల్టీలు ఉన్నాయి. కొత్తగా అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్‌లు కూడ నూతన మున్సిపాల్టీలు జిల్లాలో ఏర్పాటు కావటం జరిగింది. ఆయా మండలాలకు, మున్సిపల్ కార్పోషన్లకు, మున్సిపాల్టీలకు బిజె

ఎద్దు మృతితో జీవనాధారం కోల్పోయిన రైతు

కాంగ్రెస్ మైనార్టీ నేత ఆన్సారీ రూ.50 వేలు సాయం

కోట్‌పల్లి, అక్టోబరు, 23, ప్రభాతవార్త: కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో గురువారం నాడు ఆకస్మికంగా గ్రామానికి చెందిన కావలి మొగులయ్య ఎద్దు మృతి చెందింది. దింతో అదే గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఆన్సారీ వెంటనే రూ. 50 వేలు రైతుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులకు ఎల్లప్పుడు కష్టనష్టాల్లో ముందుండి అదు కుంటానన్నారు. రైతులు దేశానికి వెన్నుముక లాంటివారన్నారు. రైతులు ప్రతి సంవత్సరంలో ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

రైతుకు ఆర్థిక సాయం అందజేస్తున్న అయూబ్ ఆన్సారీ

కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు బిజెపి కండువా

ఎంపీ డీకే అరుణ సమక్షంలో బిజేపీలో చేరుతున్న నాయకులు

దుద్యాల్, అక్టోబరు 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గురువారం బీజేపీలో చేరారు. ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణ సమక్ష్యంలో పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన దత్తు సంజీవ, పిట్ల వెంకటేశ్, బచ్చమొల్ల హన్మంతు, సున్నపు బాల్ రాజ్, చాకలి మొగులప్పలతో పాటు పలువురు కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, బీజేపీ పార్టీ గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి ప నులకు నిధులు కావాలన్న సంప్రదిస్తే మంజూరు చేస్తానని ఎంపీ డీకే అరుణ హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ బిజేపీ సినియర్ నాయకుడు పున్నంచంద్ లాహోటి ఉన్నారు.

కీసరగుట్టలో నూతన తహశీల్దార్ పూజలు

తహశీల్దార్ యాదగిరిరెడ్డికి వేద ఆశీర్వచనం చేస్తున్న వేద పండితులు

కీసర,అక్టోబరు23,ప్రభాతవార్త : కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని శామీర్‌పేట్ మండలం నుండి కీసరకు నూతనంగా వచ్చిన తహశీల్దార్ యాదగిరిరెడ్డి గురువారం దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు స్వామివారి ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బలరామశర్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ చేయూత

యాచారం,అక్టోబరు 23, ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకం కృష్ణ (అంబ్రోస్) ఆధ్వర్యంలో భర్తను కోల్పోయి ఆర్థిక

బియ్యం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు, మాజీ సర్పంచ్ విజయకుమార్

ఇబ్బందులు పడుతున్న బి. రజితకు క్వింటాల్ బియ్యం,వృద్ధాప్యంతో బాధపడుతున్న పగిళ్ల లక్ష్మమ్మకు 50కిలో బియ్యాన్ని యూత్ కమిటీ సభ్యులతో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూకం కృష్ణ (అంబ్రోస్) మాట్లాడుతూ.. చిన్నతనంలోనే భర్తను కోల్పోయిన రజిత కుటుంబానికి , పగిళ్ల లక్ష్మమ్మ లాంటి నిరుపేదలకు ఎల్లవేళలా జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పేదలకు సహాయం అందించడంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ముందు వరుసలో ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయకంటి విజయకుమార్,యూత్ సభ్యులు నూకం మహేందర్, గుండెమోని రాఘవేందర్, గుండెమోని శివ, సామ మధుకర్, ముక్తాల లింగం, మేకం అశోక్ , ముక్తాల శివ తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ జంప్ రాష్ట్రస్థాయి పోటీకి వర్షిత్

కేశంపేట, అక్టోబరు 23, ప్రభాతవార్త : ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 పోటీలో కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన విద్యార్థి లాలమోని సాయి వర్షిత్ ముదిరాజ్. లాంగ్ జంప్ పోటీలో రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యాడు.వర్షిత్ ఇప్పలపల్లి గ్రామంలోని వీఐపీ పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి రాష్ట్ర స్థాయిలో ఎంపిక అవ్వడం పట్ల విద్యార్థి యొక్క తల్లి దండ్రులు, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ, నరేష్. పిటి రాజన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు తోటి విద్యార్థులు గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

వర్షిత్ ముదిరాజ్‌ను అభినందిస్తున్న దృశ్యం

నందిగామలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేస్తున్న మాజీ ఎంపిటిసి

కాంగ్రెస్ పాలనలో ఇంటింటా సౌభాగ్యం

నందిగామ, అక్టోబరు 23, ప్రభాతవార్త : ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యమని.. ఇల్లు లేని నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టడం గర్వకారణమని మాజీ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు. గురువారం నందిగామ మండల కేంద్రంలో 5 వ వార్డ్ ఎపురి ఆనందంకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. నిరుపేదలందరికీ ఇల్లు మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి,షాద్నగర్ ఏఎంసీ డైరెక్టర్ సి నరసింహులు, మాజీ ఎంపీటీసీ డేపల్లె కుమార్ గౌడ్, షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ సి నర్సింలు, సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి, ఎడిరే శ్రీకాంత్ గౌడ్, గంగిశెట్టి శ్రీశైలం,సి. కృష్ణ గౌడ్, ఎర్రగారి రమేష్ , అంతయ్య, శివ గౌడ్, సి బాల్ రాజ్, తడకలు జంగయ్య తదితరులు ఉన్నారు.

వైద్య కళాశాలను డీమ్డ్ వర్సిటిగా మారుస్తాం

ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త : వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలను త్వరలో డీమ్డ్ యూనివర్సిటిగా మార్చుతామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తమకు సహకారం అందించాలన్నారు. జిల్లాలోని నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి మండలంలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ పీవీ సత్యనారాయణ, సూపరిండెంట్ రామక్రిష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ జోయరాణీ, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో వేడుకలను ప్రారంభిస్తున్న మహేందర్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

స్కూటీని ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం

చేవెళ్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త : గుర్తు తెలియని వాహనం స్కూటర్‌కు ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం పగడియాల్ గ్రామానికి చెందిన వడ్ల భాగ్యలక్ష్మీ కుమారుడు వడ్ల రవికుమార్ చారి (27) గత రెండు నెలలుగా మణికొండ ప్రాంతంలో డెలివరీ బాయ్‌గా పని చేస్తూ మణికొండలోనే నివాసం ఉంటున్నాడని తెలిపారు.వడ్ల రవికుమార్ పెద్దమ్మ చంద్రమ్మ అనారోగ్యానికి గురై పరిగిలోని చత్రాజీ హస్పత్రిలో చికిత్స నిమిత్తం చేరారని తెలిపారు.అనారోగ్యానికి గురైన పెద్దమ్మ చంద్రమ్మను చూసేందుకు వడ్ల రవికుమార్(27) పగిడియాల్ గ్రామానికి చేందిన తన స్నెహితుడు సయ్యద్ సల్మాన్(27)తో కలిసి హరిజన విష్టుకు చెందిన స్కూటీ యాక్టివా నంబర్ టిజి07డబ్ల్యుటిఆర్1252పైన బుధవారం రాత్రి 7.30 గంటలకు మణికొండ నుండి బయలుదెరి పరిగికి రాత్రి సుమారు 10.00 గంటలకు చెరుకున్నారని తెలిపారు. పరిగి అసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దమ్మ చంద్రమ్మను చూసి రాత్రి 11.30 గంటలకు పరిగి నుండి తిరిగి మణికొండకు వెళ్తుండగా మార్గ మద్యలో చేవెళ్ల మండలం మల్కాపూర్ స్టేజీ సమీపంలో గురువారం తెల్తవారు జామున 2.30 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం స్కూటర్‌ను ఢీ కోట్టిన ప్రమాదంలో రవికుమార్,సయ్యద్ సల్మాన్‌లు ఇద్దరు యువకులు అక్కడిక్కడె మృతి చెందారని తెలిపారు .మృతుడు వడ్ల రవికుమార్ తల్లి వడ్ల బాగ్యలక్ష్మీ పిర్యాదు మెరకు కెసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

స్కూటర్

శుభకార్యానికి వెళ్తూ...తిరిగిరాని లోకాలకు

-ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్- ఇద్దరు చిన్నారులు మృత్యువాత - మరో ఇద్దరికి గాయాలు

కడ్తాల్, అక్టోబరు 23, ప్రభాతవార్త : వార్త మండలంలోని ముద్విన్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం ముద్విన్ గ్రామానికి చెందిన తలాటి హరిబాబు, తలాటి స్వామి కుటుంబ సభ్యులతో కలిసి శుభకార్యానికి మాల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యలో యాచారం మండలం సాగర్ హైవే తమ్మలోని గూడ గేటు వద్ద ద్విచక్ర వాహనానికి ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అభిరామ్ (9)ఆర్తి రామ్(5)ఇద్దరు చిన్నారులు మృతి చెందగా, తలాటి స్వామి(37) స్వాతిక్ (4) లకు తీవ్ర గాయాలు అయ్యాయి .అల్లారు ముద్దుగా పెంచుకున్న చిన్నారులు కళ్ళ ముందే మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆయుధాల వినియోగం, చట్టాలపై అవగాహన

ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త : చట్టాలని పాటించడం, పౌర హక్కులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సిఐ భీమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ డిఎస్పి హజరై విద్యార్థులకు పోలీసు విధుల పట్ల, ఆయుధాల వినియోగం, చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థికి పోలీస్ స్టేషన్లో పరిసరాలను వివరిస్తూ పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి కూడా ప్రత్యక్షంగా చూపిస్తూ వివరించారు.

ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగివుండాలని,ప్రజా భద్రత ను కాపాడటం, చట్టాల ు పాటించడం, పౌరుల హక్కుల ు గౌరవించడం వంటివి సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చట్టబద్ధమైన ఉత్తర్వుల ు పాటించడం, నేరాల ు నివారించడం, ప్రజలకు సహాయం చేయడం పోలీసుల ముఖ్య విధులుపైన విద్యార్థి దశ నుండి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు గిరన్న, ప్రవీణ్,మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పరికరాల పంపిణీ

పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న నిర్మాణ రంగ సంస్థ ప్రతినిధి నాగేంద్రప్రసాద్

వికారాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని సిద్దులూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్రముఖ నిర్మాణ రంగ అధిపతి నాగేంద్ర ప్రసాద్ స్పోర్ట్స్ మెటీరియల్‌ను విరాళంగా అందజేశారు. పాఠశాలలో ఆట వస్తువుల లేమిని గ్రహించిన ప్రధానోపాధ్యాయుడు పట్లోళ్ల రామకృష్ణారెడ్డి వారిని సంప్రదించగా ఉదార స్వభావంతో ఆట వస్తువులు అందించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు నేటి సాంకేతిక యుగంలో చదువుతో పాటు ఆటలలో కూడా రాణించాలని అన్నారు. చదువులో పోటీ ప్రపంచాన్ని తట్టుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులోనే కాక వివిధ ఆటలలో రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచటం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తోపాటు స్వచ్ఛంద సంస్థలు, మేధావులు సహకరించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు,స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సౌకర్యాల ు వాడుకొని విద్యార్థులు చదువు, ఆటల్లో రాణించి దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యా యులు వెంకటేశం, ప్రతాప్, రాజు, రమేష్,ఆంజనేయులు, మీనా కుమారి, సంగీత, శ్రీదేవి, నరేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జానపద నృత్య పోటీలో మేడ్చల్ బాలికల ప్రతిభ

బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

మేడ్చల్, అక్టోబరు 23. ప్రభాతవార్త : సమగ్రశిక్ష తెలంగాణ ఎస్‌సీఈఆర్‌టీ హైదరాబాద్, పాపులేషన్ ఎడ్యుకేషన్ సెట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలో మేడ్చల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి మొదటి బహుమతిని సాధించారు. ఈనృత్య ప్రదర్శనలో విద్యార్థినులు తమ నైపుణ్యాన్ని, జానపద సాంస్కృతిక సంపదను ప్రతిబింబిస్తూ అందరి ప్రశంసలు పొందారు. నృత్యాన్ని సమర్థవంతంగా సమన్వయం చేసి, న్యాయనిర్ణేతలకు వివరించిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కవిత గైడ్ టీచర్‌గా వ్యవహరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినుల కృషి, క్రమశిక్షణ, కళాప్రతిభే ఈ విజయానికి మూలమని, ఈ ప్రోత్సాహం భవిష్యత్తులో మరిన్ని విజయాలకు దారి తీస్తుందని ప్రధానోపాధ్యాయురాలు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని, పిల్లలు ప్రతిసారి కొత్తదనం చూపిస్తూ మాకు గౌరవం తెస్తున్నారని అన్నారు. గైడ్ టీచర్ కవిత మార్గదర్శకత్వంలో సాధించిన విజయంపై తమకెంతో తమను సంతోషపరిచిందని అన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ధారూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త: అడవిలో నుంచి అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక ు తరలిస్తుండగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. డిప్యూటీ ఎఫ్ఆర్ఓ హేమ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూర్ రేంజ్ పరిధిలోని గట్టేపల్లి అడవిలో మొక్కల ు ఇన్స్పెక్షన్ చేస్తుండగా, అదే సమయంలో ఎలాంటి అ నుమతులు లేకుండా అటవీ మార్గం నుంచి ఇసుక ట్రాక్టర్ తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ల ను వెంటనే అటవీశాఖ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశామని ఆమె తెలిపారు. ట్రాక్టర్ గట్టేపల్లి గ్రామానికి చెందిన చాకలి పాండుకు చెందినదిగా గుర్తించారు. ఎవరైనా అడవి ప్రాంతం నుంచి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు

బఫర్‌జోన్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఖబడ్దార్

మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి వార్నింగ్

కీసర, అక్టోబరు23, ప్రభాతవార్త : దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే ధ్యేయమని మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సాయి గార్డెన్స్ కాలనీలోని ప్రజలతో కలిసి పర్యటించారు. కాలనీవాసులు ఎదుర్కొం టున్న పలు సమస్యలను విన్నవించగా వాటి పరిష్కార దిశగా తక్షణ చర్యలు తీసుకునేలా మున్సిపల్ అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం చీర్యాల పరిధిలోని బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీలో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది సమక్షంలో పెద్ద చెరువు బఫర్ జోన్ గుర్తింపు కోసం సర్వే నిర్వహించారు. సంబంధిత రికార్డులను పరిశీలించి భవిష్యత్తులో బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం అహ్మద్‌గూడ నుండి కీసర రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న చెట్లకు రంగులతో అందంగా అలంకరించడం పట్ల అభినందించారు. ప్రజయ్ సాయి గార్డెన్ కాలనీలో ప్రజలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దమ్మాయిగూడ నాసిన్ చెరువు కట్టపై సిసి రోడ్డు నిర్మాణం మున్సిపల్ నిధులు 40 లక్షలతో పనులను ప్రారంభించారు.

కాలనీలలో సమస్యలను తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి

గ్యాంగ్ రేప్ కేసులో నిందితుల అరెస్ట్

కొత్తూరు, అక్టోబరు23, ప్రభాతవార్త : కొత్తూరు మండలం పరిధిలోని ఎస్తిపల్లి గ్రామంలో గతంలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు చేదించారు.గత మార్చి 30 నుంచి ఏప్రిల్ 4, 2025 వరకు శేరిగూడ భద్రాయపల్లి గ్రామంలో బీరప్ప, మహాకాళి దేవాలయ ఉత్సవాలు జరిగిన సందర్భంగా చోటుచేసుకున్న ఘోర సంఘటనలో, ఒక మహిళపై జరిగిన సామూహిక అత్యాచారం మరియు హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఏడాది మార్చి 30న రాత్రి సమయంలో గ్రామ శివారులో కోళ్ల పడకల్ వెళ్లే దారిలో గ్రామానికి చెందిన మానసిక స్థితి సరిగా లేని ఒక మహిళపై మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు దారుణంగా దాడి చేసి, అత్యాచారం జరిపి, రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసు దర్యాప్తును వేగవంతం చేసిన ప్రస్తుత ఇన్స్పెక్టర్ జి. నర్సయ్య, క్రైమ్ టీంను మూడు బృందాలుగా ఏర్పాటు చేసి నిందితులను గాలించారు. గడచిన వారం రోజులుగా కొనసాగిన శ్రద్ధతో చేసిన ప్రయత్నాల ఫలితంగా గురువారం ఉదయం నిందితులైన దండు చందు, కుమ్మరి నరేష్, కొండపల్లి వెంకటేష్, కొండపల్లి శ్రీశైలం లను పట్టుకొని విచారణ జరిపారు. విచారణలో నిందితులు నేరాన్ని ఒప్పుకోవడంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ జి. నర్సయ్య, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చారి, కానిస్టేబుల్స్ అర్రా కుమార్, ఎం. రవి కుమార్, మహిపాల్ లను శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ అభినందించారు.

కళ్యాణలక్ష్మి పథకం పేదలకు వరం

పూడూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త : పేదలకు కళ్యాణలక్ష్మి పథకం వరంలాంటిదని పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు.అనంతరం రాకంచెర్ల గ్రామంలోని పత్తిమిల్లులో సిసిఐ కొనుగోళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా వధువు తరపు తల్లిదండ్రులకు కొంతమేర ఆర్థిక భారం తగ్గుతుందన్నారు.పిల్లలకు సరియైన వయస్సు లోనే వివాహాలు చేయాలని మైనర్‌లకు వివాహాలు చేస్తే చట్టరిత్యా నేరం అవుతుందని వివరించారు.జిల్లాలోనే పూడూరు మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,ఆత్మా కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,తహశీల్దారు విజయ్‌కుమార్ ఎంపిడిఓ పాండు,జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శులు పెంటయ్య,మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్,నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి,జె రాములుశ్రీనివాస్‌రెడ్డి,వీరేష్,అజీంపటేల్,తదితరులు పాల్గొన్నారు.

పాలాల బాట అభివృద్ధికి స్వచ్ఛంద విరాళం

మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆదర్శం..

మొయినాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త : తన సొంత డబ్బులతో రైతుల కోసం వాగుదాటేందుకు, ఇబ్బందులు లేకుండా తూములను వేయించి, నక్షబాటలో మోరం మట్టిని వేసి రైతులకు దారిని సుగుమం చేశారు, మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామంలో మాజి సర్పంచ్ తోల్కట్ట శ్రీనివాస్ తన గ్రామంలోని రైతులకు పోల్లాలోకి వేల్లేందుకు గత కోన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, తన దృష్టికి తీసుకురావడంతో మానవత్వంతో తోల్కట్ట గ్రామం నుండి మల్కాపూర్ నక్షబాటను తన సొంత నిధులతో లక్షరూపాయలు కర్చుపెట్టి రైతులకు దారి వేసాడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ఎదుర్కోంటున్న సమస్యను నా దృష్టికి వచ్చిన వెంటనే తన వంతు బాధ్యతగా గ్రామంలోని రైతులు ఇబ్బందులకు గురికాకుడదనే ఉద్దేశంతో తక్షణమే లక్షరూపాయలు ఖర్చుచేసి, తమ గ్రామం నుండి మల్కాపూర్ నక్షదారిలో వాగు ఉండడంతో వాటిలో పెద్ద తూములను ఏర్పాటుచేసి, ఆ దారి అంతా మోరం మట్టితో రైతులకు ఇబ్బందిలేకుండా చేశానని వివరించారు. ఇది తన బాధ్యతగా చేశానన్నారు, మాజి సర్పంచ్ శ్రీనివాస్ పట్ల రైతులకు చేసిన సహాయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యాక్రమంలో మాజి వార్డుమెంబర్ రమేస్, అన్వర్ పటేల్, ఎండి. తాయారు, ఎండి. నయూం, మల్లయ్య, ముంద్ర వెకటయ్య, ఇల్టం మల్లయ్య, అబ్దుల్ జబ్బార్, కార్యసారం మల్లేష్, వడ్ల వెంకట్ చారి, చెన్నయ్య, చిన్నయ్య, స్వామి, బోడ యాదయ్య, కె. కుమార్, గ్రామ రైతులు తధితరులు పాల్గొన్నారు.

రిపేర్లు చేసిన రహదారిని పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు

ఎంపిడివో భవన స్లాబ్ పనులకు శ్రీకారం

నందిగామ, అక్టోబరు 23, ప్రభాతవార్త :నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయ రెండవ అంతస్తు నిర్మాణ పనులకు నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ పూజలు చేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రత్యేక నిధులు మంజూరు చేయించి భవ

బలహీనవర్గాల నాయకులందరూ ఏకమవ్వాలి

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: బలహీన వర్గాల నాయకులందరూ ఏకమై కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. గురువారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు బలహీన వర్గాల పట్ల ఏనాడూ చిత్తశుద్ధి లేదని, దానికి ఉదాహరణే కొండా సురేఖ ఉదంతమని విమర్శించారు. హామీల ఆర్భాటంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. మేడారం జాతరకు సంబంధిం చిన పనుల టెండర్ విషయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతూ ఉంటే కమీషన్లు తనకు రాలేదంటూ ఓ మంత్రి ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయటం, ముఖ్య మంత్రి బీసీ మహిళ అని కూడా చూడకుండా ఆమెపై చర్యలకు ఉపక్రమించటం విడ్డూరంగా ఉందన్నారు. ఇంత జరుగుతున్నా బీసీలకు న్యాయం చేస్తామని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని, రాష్ట్ర మంత్రి వర్గంలోని మంత్రులే ప్రభుత్వానికి వ్యతిరే కంగా మాట్లాడుతూ ప్రజల కోసం ఏమీ చేయట్లేదంటూ ప్రకటి స్తుంటే సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి, జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్ పాల్గొన్నారు.

దోమలగూడలో వైభవంగా సదర్ సమ్మేళనం

సదర్ ఉత్సవాలలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్

ముషీరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం, దోమలగూడలో మహంకాళి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ హాజరుకాగా, మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి పలు ఆహ్వానాలు

ఆహ్వానాలు అందుకుంటున్న శ్రీశైలంగౌడ్

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద గురువారం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానాలను అందజేయడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బొడ్డు రవి, లింగం యాదవ్, బాలరాజ్, మోతే శ్రీనివాస్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, సునీల్ చౌదరి, నాయుడు, రంగా, ఎల్లేష్, మూర్తి, కోటేశ్వరరావు, సురేష్, ప్రసాద్, యాదవ రావు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలతో పొందిన రేషన్‌షాపును రద్దు చేయాలని వినతి

నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : గండిపేట మండలం నార్సింగి గ్రామంలో స్థానికేతరుడు తప్పుడు పత్రాలు సమర్పించి పొందిన రేషన్ షాపును రద్దు చేయాలని కోరుతూ గురువారం రాజేంద్రనగర్ ఆర్డీఓకు వినతిపత్రంను అందజేశారు. నార్సింగికి చెందిన బాలమణి అనే మహిళ మాట్లాడుతూ రేషన్ డీలర్ శ్రావణ్ నాయక్ నా ఇంటి నెంబర్ 8-47లో ఉంటున్నట్లు తప్పుడు దృవ పత్రాలు తీసుకొని, అధికారులను తప్పుదోవ పట్టించి రేషన్ షాపును పొందాడని పేర్కొన్నారు. గత 45.సంవత్సరాలుగా నేను ఈ ఇంట్లో ఉంటున్నానని, శ్రావణ్ నాయక్ ఎప్పుడు కూడా మా ఇంట్లో ఉండలేదని తెలిపింది. శ్రావణ్ నాయక్ కరీంనగర్ నివాసి అని, నా ఇంటి నెంబర్‌పై తప్పుడు ధృవపత్రాలు పొంది రేషన్‌షాపును పొందాడని, స్థానికేతరుడైన శ్రావణ్ నాయక్ పేరుపై ఉన్న రేషన్ షాపును వెంటనే రద్దు చేసి, స్థానికులకు కేటాయించాలని ఆర్డీఓకు ఇచ్చిన వినతిపత్రంలో కోరానని బాలమణి వివరించారు.

ప్రచారంలో పిజెఆర్ కుమార్తె



ప్రచారంలో పాల్గొన్న విజయారెడ్డి

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ తరుపున పీజేఆర్ కుమార్తె, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ కార్యదర్శి పి. విజయారెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని ప్రేమ్‌నగర్, ఆనంద్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్, ఓల్డ్ సుల్తాన్ నగర్, బంజారా నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఆమెతోపాటు కాంగ్రెస్ నేతలు శివకుమార్, రఘునాయక్, మనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురడం తథ్యం : సీతారాం ధూళిపాళ

నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గులాబీ జెండా ఎగురడం తథ్యమని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట ప్రాంతంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ, ఉపేంద్రనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ ...ఆచరణకు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండేళ్లుగా అధికారంలో ఉంటున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా చతికిల పడిందన్నారు. హైడ్రా పేరుతో పేదల గూళ్లు కూలుస్తు పెద్దలకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అంటే ప్రపంచ స్థాయిలో ఓ బ్రాండ్‌గా ఉండేదని, ఇప్పుడా పేరంతా గంగలో కలిసిపోయిందన్నారు. అమెరికా, చైనా, సింగాపూర్ దేశాలకు చెందిన బడాబడా పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడం వలన వేగంగా అభివృద్ధి సాధ్యపడిందని, ఇప్పుడు హైడ్రాను తీసుకొచ్చి పెట్టుబడి దారులందరిని హడలెత్తించారన్నారు. రియల్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న మణికొండ మున్సిపల్ నాయకులు.

వ్యాపారం కుదేలై వేలాది మంది రోడ్డుపాలయ్యారని తెలిపారు. ఏ రంగం చూసినా కాంగ్రెస్ పాలనలో పాతాళానికి పడిపోయిందని, ఇలాంటి సర్కారు కళ్లు తెరువాలంటే, ప్రజలకు మేలు చేయాలంటే జూబ్లీహిల్స్‌లో ఓడించి తీరాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అండె లక్ష్మణ్ రావ్, షేక్ ఆరీఫ్, సుమ, దేవిప్రియా, ప్రభు, జోనయతి, విఠల్, శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి, పరమేశ్వర్, అశోక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి జిల్లా, రెవిన్యూ, మండల, గ్రామాల్లో రిలే నిరాహార దీక్షలు

సైఫాబాద్, అక్టోబరు 23 ప్రభాతవార్త: స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడీ చేసి పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేసి 9వ షెడ్యూల్డ్‌లో చేర్పించాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఇందుకోసం ప్రభుత్వంపై వత్తిడి పెంచేందుకు ఈ నెల 27వ తేదీ నుంచి నవంబరు 5 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, రెవిన్యూ, మండల, గ్రామ స్థాయిల్లో రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ హెచ్చరించారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 42 శాతం బిసి రిజర్వేషన్‌లపై విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి, కాంగ్రెస్ సంవిధాన్ అధ్యక్షుడు డాక్టర్ వినయ్‌కుమార్, టిడిపి నాయకుడు పి.సాయిబాబు, దాస్‌రామ్‌నాయక్, మాస్ అధ్యక్షుడు కె.నర్సింగ్‌రావు మాట్లాడారు. రాష్ట్రంలో జనగణనలో కులగణన జరిగి ఏడాది గడిచినప్పటికి బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లు సాధించేవరకు బిసిలందరిని ఒకేతాటిపైకి తీసుకువచ్చి

సమావేశంలో మాట్లాడుతున్న సిరికొండ మధుసూధనాచారి. చిత్రంలో ఎర్ర సత్యనారాయణ తదితరులు

ఐక్యంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. అధికార పార్టీ కుయుక్తులను తట్టుకోవడానికి ఇదే సరైన మార్గమని, ఇందుకోసం అన్ని జిల్లాల బాధ్యులను ప్రకటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలను, అన్ని కుల సంఘాలను, బలహీనవర్గాల సంఘాలను చేర్చుకుంటామన్నారు. 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలకు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు శ్రీనివాస్ యాదవ్, కొసగి శ్రీనివాస్, వంశీకృష్ణ, శారదగౌడ్, మట్టా జయంతిగౌడ్, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్మనరీ హైపర్‌టెన్షన్ చికిత్సలో నిమ్స్ మరో మైలురాయి

జూబ్లీహిల్స్, అక్టోబరు 23, ప్రభాతవార్తః నిమ్స్‌లోని కార్డియాలజీ విభాగం అరుదైన వైద్య విజయం సాధించింది. చెన్నైకి చెందిన 30 ఏళ్ల పాథలజిస్ట్ మహిళపై దేశంలో అత్యాధునికమైన పల్మనరీ ఆర్టరీ డెనర్వేషన్(పీఏడీఎన్) పద్ధతిని ఉపయోగించారు. రోగి ఐజెన్‌మెంగర్ సిండ్రోమ్ ఇ-పీడీఏ, తీవ్రమైన సబ్‌సిస్టమిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. కాగా నిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. రామకుమారి ఆధ్వర్యంలో, వైద్య బృందమైన డాక్టర్ నుషా దొడ్డి, డాక్టర్ ఉమాదేవి కరూరు, డాక్టర్ అజయ కశ్యప్, డాక్టర్ మౌనిక మెల్లంపుట్టి, డాక్టర్ పి. వినయ్‌కుమార్, డాక్టర్ కె. భరత్‌రెడ్డి, డాక్టర్ నరేష్ నాయుడు, డాక్టర్ పి. చంద్రకాంత్ బృందం ఆమెకు చికిత్సను అందించారు. చికిత్స అనంతరం రోగి పల్మనరీ ఆర్‌టరీ ప్రెషర్ 105ఎంఎంహెచ్‌జీ నుండి 88 ఎంఎంహెచ్‌జీకి తగ్గింది. ఈ విధానం గుండె మార్పిడికి ఒక 'బ్రిడ్జి టు ట్రాన్స్‌ప్లాంట'గా ఉపయోగపడుతుందన్నారు. తద్వారా తీవ్రమైన పల్మనరీ హైటెన్షన్ ఉన్న రోగులకు కొత్త ఆశ కల్పిస్తుందన్నారు. పీఏడీఎన్ అనేది క్యాథెరటర్ ఆధారిత నూతన వైద్య పద్ధతని, సాధారణ

శస్త్రచికిత్స నిర్వహించిన నిమ్స్ కార్డియాలజీ వైద్య బృందం

ఔషధ చికిత్సలకు, తీవ్రమైన ప్లమనరీ హైపర్‌టెన్సన్ రోగులకు ఇది ఉపయోగపడుతుందని నిమ్స్ డైరక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఇది తొలి పీఏడీఎన్ శస్త్రచికిత్సని, దేశంలో ఆరో విజయవంతమైన కేసని అన్నారు. ఇది ఇవటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో నిమ్స్ సాధించిన విశిష్ట ముందడుగని అన్నారు. ఈ సందర్భంగా శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. డాక్టర్ ఎన్. రామకుమారి మాట్లాడుతూ నిమ్స్ నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు కేంద్రమని అన్నారు.

అండర్ 19 పోటీల్లో ఆర్యన్ యాదవ్‌కు గోల్డ్ మెడల్

గోల్డ్ మెడల్ సాధించిన ఆర్యన్ యాదవ్‌ను పలువురు అభినందిస్తున్న దృశ్యం

చార్మినార్,అక్టోబరు 23 ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ 69వ ఇంటర్ స్టేట్ ఛాంపియన్ షిప్ అండర్ 19 పోటీల్లో పాతబస్తీ గొల్లకిడికి జై భవానీ వ్యాయామ శాలకు చెందిన ఆర్యన్ యాదవ్ గోల్డ్ మెడల్ సాధించారు.కాగా 92 కేజీల పోటీలకు ఆర్యన్ యాదవ్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన గొల్లకిడికి జై భవానీ వ్యాయామశాలకు చెందిన ఆర్యన్ యాదవ్‌ను పలువురు అభినంధించారు.

భాగ్యలక్ష్మీ అమ్మ వారి ఖజానా పంపిణీ

చార్మినార్,అక్టోబరు 25 ప్రభాతవార్త : దీపావళీ సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో భక్తులకు అమ్మ వారి ఖజానా పంపిణీ చేస్తున్నారు.అమ్మ వారి నాణేలు కోసం పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు .కాగా గురువారం చార్మినార్ నుంచి గుల్జారాహౌస్ ఫౌంటెన్ వరకు భక్తులు అమ్మ వారి సందర్శన కోసం క్యూలో నిలబడి ఉన్నారు.ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అత్యంత వైభవంగా దీపావళీ మహా మహోత్సవాలు జరిగాయి. చార్మినార్ పోలీసులు గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు.

బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ శంకుస్థాపన

నాచారం,అక్టోబర్ 23 ప్రభాతవార్త : మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ. 60 లక్షల రూపాయల వ్యయతో సూర్యనగర్ కాలనీ, బ్యాంక్ కాలనీ ప్రధాన రోడ్డు బీటీ రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ్మరెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో జిఎచ్ఎంసి కాప్రా సర్కిల్ డీఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యనగర్ కాలనీ అధ్యక్షుడు కోతి యాదగిరి గౌడ్, బాంక్ కాలనీ అధ్యక్షుడు జెట్టంగి రవి యాదవ్, స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి, అంజయ్య, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, చిన్న, రవీందర్ రెడ్డి, పవన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదను లక్షీ్మనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, దయా కర్ రెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, పీరు నాయక్, జబ్బార్, వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతికై ప్రపంచం భారత్‌వైపు చూస్తుంది

లక్ష్మణ్‌ని సత్కరిస్తున్న అధ్యాపకులు

సైఫాబాద్, అక్టోబరు 23 ప్రభాతవార్త: విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలతో దేశం, సమాజం కోసం సేవ చేసే మహాభాగ్యంగా ప్రశాసనిక రంగంవైపు దృష్టి సారించాలని అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ సంయోజకులు గుంతలక్ష్మణ్ చెప్పారు. నారాయణగూడలోని బాబూ జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సివిల్స్ పరీక్షల సంసద్ధత విషయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.ఎం. విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. లా ప్రొఫెసర్ గంగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ద్వారా ఏక కాలంలో విద్యార్థులు రెండు-రెండు కోర్సులు చేయవచ్చునని, అకాడమిక్ చదువుతోపాటు నైపుణ్య వికాస కోర్సులు నేర్చుకోవ చ్చునని చెప్పారు. దీనికి తారక శ్రీనివాసరావు ధృవ సంస్థ చక్కటీ వేదికలా ఉందన్నారు. ఈ సదస్సులో కళాశాల వైస్-ప్రిన్సిపల్ డా.రాపోలు శ్రీనివాస్‌రావు, తెలుగు శాఖ అధ్యాపకురాలు డా.ఎన్. దీపిక డా.జె.గంగా ధర్, డా.ముత్తయ్య, చెన్నూరు అరుణ, స్వాతి, మొహమ్మద్ సైఫుద్దీన్ పాల్గొన్నారు.

బోగస్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులకు రిమాండ్

నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : చనిపోయిన వ్యక్తి బతికున్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి, ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులను గురువారం నార్సింగి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అతని స్నేహితులతో కలిసి ధరణి ఇన్ఫ్రా పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. పుప్పాలగూడ గ్రామంలో ప్లాట్ నెంబర్ 790(200) గజాల స్థలంను రంగారెడ్డి జిల్లా బాలాపూర్ ప్రాంతానికి చెందిన ఏదులాపురం శంకర్‌రెడ్డి, కడపకు చెందిన జగదీష్‌రెడ్డి, పులివెందులకు చెందిన సామల కిరణ్ కుమార్‌లు రూ.1,21,30,000లు తీసుకొని శ్రీకాంత్‌కు రిజిస్ట్రేషన్ చేయించారు. శ్రీకాంత్‌కు అమ్మిన ప్లాటు ఓనర్ గతంలోనే చనిపోగా అది దిచిపెట్టి, అతడి పేరుపై మరో వ్యక్తి తప్పుడు ఆధార్‌కార్డు, పాన్‌కార్డులను తయారు చేసుకొని రిజిస్ట్రేషన్ కార్యాలయంకు వచ్చి రిజిస్ట్రేషన్ చేశారు. కొన్ని రోజుల తరువాత అసలు విషయం తెలుసుకొని శంకర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డిలను నిలదీ యగా వారు తప్పించుకొని తిరుగసాగారు. తాను మోస పోయానని గ్రహించిన శ్రీకాంత్ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు శంకర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, కిరణ్ కుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా నార్సింగి ఏసీపీ రమణా గౌడ్ మాట్లాడుతూ నార్సింగి ప్రాంతంలో ప్లాట్లు, ఇళ్లు కొనాలనుకునే ప్రజలు అన్ని రకాల విచారణలు చేసుకున్న తరువాతనే కొనాలని సూచించారు. మోసపూరిత, తప్పు డు డాక్యుమెంట్లు సృష్టించి ప్లాట్లు, ఇళ్లు అమ్మితే చట్ట పరిధిలో కఠినంగా శిక్షలు పడేలా కేసులు పెడ్తామని స్పష్టం చేశారు.

గాంధీనగర్ డివిజన్ పిఅండ్‌టి పార్క్ సుందరీకరణ

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పి అండ్ టి పార్క్ సుందరికరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ వివరించారు. గురువారం గాంధీనగర్ డివిజన్ పి అండ్ టి పార్క్ సుందరికరణ పనులను స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. సుందరికరణలో భాగంగా పి అండ్ టి (సురభి)పార్క్‌లో పనులను వేగవంతం చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, నేతలు సాయి కుమార్,జ్ఞానేశ్వర్,అరియు స్థానికులు శ్రీనివాస్,రాజశ్రీ, సువర్ణ,రాజేశ్వర్ రావు,అఖిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విభాగం చేపట్టి న పనుల్లో కాంపౌండ్ వాల్ రిపేర్లు,ఫెన్సింగ్,పెయింటింగ్, పార్క్ చుట్టూ మేష్ ఏర్పాటు వాకింగ్ కొరకు పాత్ వే పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. త్వరలో, ఆహ్లాదకరమైన చక్కటి మొక్కలను ఏర్పాటు చేసి స్థానిక కాలనీ వాసులకు ఉపయోగకరంగా అందుబాటులోకి చేస్తామని అన్నారు.

వాటితో పాటు తమకు అందిన ఫిర్యాదు మేరకు పార్కు ప్రాంగణంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీసు శాఖను కోరడం జరిగిందని, ప్రతిరోజూ సాయంత్రం 7:30 గంటలకు పార్కు ముసివేయబడుతుందని,ఆతరువాత పార్క్ ప్రాంగణంలో ఏవైనా చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరిగితే వెంటనే స్థానికులు డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించేయాలని కార్పొరేటర్ కాలనీ వాసులకు సూచించారు. గత కొన్ని ఏళ్లుగా నిరుపయోగంగా పడి వున్న పార్కును,ఎ నాయకులు, అధికారులు పట్టించుకోలేదని, కార్పొరేటర్ పావని వినయ్ ప్రత్యేక దృష్టి వహించి చేపట్టిన చర్యలతో కాలనీకి ఒక పార్కు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు, కాలనీ వాసులు కార్పొరేటర్ గారికి కృతజ్ఞతలు తెలియచేసారు.

విద్యుద్ఘాతంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ఘటకేసర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: పొలంలో వరికోత పనులు చేస్తుండగా కరెంట్ తీగ తగిలి ఓట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందిన సంఘటన ఘటకేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఘటకేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ నిమ్మల సాయికుమార్ (23) బలిజోనిబావి వ్యవసాయపొలంలో వరికోత యంత్రంతో వరికోసే పనులు చేయిస్తుండగా బోర్‌మోటార్ సర్వీస్‌వైర్ యంత్రానికి అడ్డురాగా తీగను తొలగించే క్రమంలో కరెంట్‌షాక్ తగలి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. స్థానికులు గమనించి ఘటకేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు మృతుని తల్లి నిమ్మల లక్ష్మి ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘటకేసర్ ఎస్ఐ షైక్ హీనా తెలిపారు.

తరగతి నుంచే కమ్యూనికేషన్ స్కిల్స్

(మొదటి పేజీ తరువాయి)

అది మీకు భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతుందని సందర్భోచితంగా మీ ఆలోచనలను బయటికి తేవాలని తద్వారా మీలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు.అంతే కాకుండా ప్రతి క్లాస్ అయిన తరువాత ఆ క్లాస్‌లో చెప్పిన సబ్జెక్టుపై స్టూడెంట్ క్లుప్తంగా స్పీచ్ ఇవ్వాలని అందువల్ల మీలోని స్కిల్స్ మెరుగుపడడంతో పాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు.ఆకస్మాత్తుగా ఎవరైనా ఉపన్యాసం ఇవ్వమన్నప్పుడు ఆసంబంధిత సబ్జెక్టుపై మీకున్న అవగాహనతో పరిచయం,బాడి,ముగింపు వంటి అంశాలతో క్లుప్తంగా ముగించాలని విద్యార్థులకు వివరించారు .విద్యార్థులతో ముచ్చటిస్తూ మీకు ఏఏ సబ్జెక్టు కష్టంగా ఉందని అడుగగా విద్యార్థులు గణితం అని బదులిచ్చారు.ప్రతి సమస్యకు ఒకే పద్ధతిలో పరిష్కారం కాకుండా ప్రత్యామ్నాయంగా కూడా పరిష్కరించే పద్ధతిలో నేర్చుకోవాలన్నారు .అందుకు టీచర్ల సహయం తీసుకోవాలని సూచించారు .విద్యార్థులు భవిష్యత్తులో ఏమేమి కావాలనుకుంటున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకుని కలెక్టర్ వారికి అవసరమైన సలహాలు,సూచనలతో పాటు ఆయా రంగాలపై మార్గనిర్దేశం చేశారు.పదవతరగతి తర్వాత మీ భవిష్యత్తు ప్రణాళికకు అనుగుణమైన సబ్జెక్టులను ఎంచుకుని ఆయా రంగాలలో రాణించాలని పదవ తరగతి బాగా కష్టపడి చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు ఆల్ వి బెస్ట్ తెలిపారు.కలెక్టర్ అందించిన మార్గ నిర్దేశ సూచనలకు విద్యార్థులు ఎంతగానో ఆనందించి కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం డైనింగ్ హాల్ వంట సామాగ్రిని పరిశీలించారు.మెను ప్